


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 300 ఆదివారం 27-10-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# సన్నవడ్లకు రూ.500 బోనస్

- ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ఉద్యోగులకు రెండు డిఏల చెల్లింపు
- ములుగులో గిరిజన వర్సిటీకి211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం



**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి హైదరాబాద్**

రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్శిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహారాష్ట్ర,జార్ఖండ్ ఎన్నికలకు దూరం

## ఆప్ అధినేత కేజ్రీవాల్ నిర్ణయం



**న్యూఢిల్లీ,అక్టోబర్26:** హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైన ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించిందని ఆ పార్టీ నేత సంజయ్ సింగ్ తెలిపారు. మహా వికాస్ అఘాడీ కూటమిలోని పార్టీలకు మద్దతుగా తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ విషయంలోనూ ఆమ్ ఆద్మీ పార్టీ ఇదే వైఖరి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. హేమంత్ సోరెన్‌కు మద్దతుగా ఝార్ఖండ్ ముక్తి మోర్చాకు కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్రలోని 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరనుండగా.. ఝార్ఖండ్‌లో 13, 20 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెలువడనున్నాయి. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి పోటీగా విపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమి స్థాపించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీ, గుజరాత్, హరియాణా రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలిసి ఆప్ పోటీ చేసింది. ఒక్క పంజాబ్‌లో మాత్రం ఒంటరిగా బరిలోకి దిగింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సొంతంగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైంది. తాజాగా మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా నిలిచింది.


# ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

**తొలి సమయం, ములుగు,అక్టోబర్26:** దక్షిణభారత కుంభమేళాగా ఖ్యాతిగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మల మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర జరగనుంది. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర జరుగుతుండగా.. అధిక సంఖ్యలో భక్తులు వనదేవ తలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనంలో కొలువైన వనదేవతలు జనం మధ్యకు రావడంతో అడవి అంతా జనసంద్రమవుతుంది. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇవాళ సమావేశమైన పూజారులు.. మినీ జాతర తేదీలను ప్రకటించారు.

# వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి

**ఆస్తులకు వారి పేర్లు పెట్టుకుంటే వారివే అవతాయా?**

**మీడియా సమావేశంలో షర్మిల కన్నీటి పర్యంతం**



విజయవాడ,అక్టోబర్26: వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. అన్ని కుటుంబాల్లో ఉంటే వ్యవహారం అంటూ తమఆస్తులపై జగన్ చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. తల్లిపై కేసులు పెట్టి కోర్టుకు లాగడం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమోషన్‌కు గురైన షర్మిల కన్నీటి పర్యంత అయ్యారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సుబ్బారెడ్డి వ్యాఖ్యపై స్పందించారు. 'న బిడ్డలు కూడా మీ కళ్ల ముందే పెరిగారు.. వారికి అన్యాయం చేయాలని ఎలా అనిపించింది. అన్ని విషయాలు తెలిసి కూడా బాబాయి ఎందుకిలా మాట్లాడుతున్నారు' అని కన్నీటి పర్యంతమయ్యారు. జగన్ పదవులు ఇస్తే సుబ్బారెడ్డి అనుభవిస్తున్నారు.. ఆయన అలా మాట్లాడకపోతే ఇంకెలా మాట్లాడుతారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు ఆర్థికంగా లాభపడ్డారు. సుబ్బారెడ్డే కాదు.. సాయిరెడ్డి కూడా అలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే ఆయన కూడా వాళ్ల టీమ్‌లోనే ఉన్నారు. జగన్ పక్కన వాళ్లు ఉన్నారని తెలిసి కూడా నిన్న రాసిన లేఖలో వాళ్ల పేర్లు ప్రస్తావించాను. నేను చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి చెబుతున్నది కూడా నిజమని ఆయన ప్రమాణం చేయగలరా? నలుగురు మనవళ్లకు ఆస్తిలో సమాన వాటా అని రాజశేఖర్‌రెడ్డి బ్రతికుండగానే చెప్పారు.


# రేవంత్ వైఖరి వల్లనే పోలీసులు రోడ్డెక్కారు

**వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత సిఎందే**

**హోంమంత్రి లేకపోవడం వల్లనే ఈ సమస్యలు**

**మీడియాతో మాజీమంత్రులు సబిత, సునీత**





హైదరాబాద్,అక్టోబర్26: సీఎం రేవంత్‌రెడ్డి వైఖరి వల్లనే కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డెక్కాల్సి వచ్చిందని మాజీ మంత్రులు, బీఆర్ఎస్ మహిళా నేతలు సబిత ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలు ఆరోపించారు. హోంశాఖ నిర్వహిస్తోన్న రేవంత్ ఫెయిల్ అవ్వటంతోనే పోలీస్ కుటుంబాలు బయటకు వచ్చాయని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో సబిత ఇంద్రారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఏక్ పోలీస్ వ్యవస్థపై సీఎం రేవంత్ మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 18రోజులకు 4రోజులు కుటుంబంతో గడిపే పాత పద్ధతిని కొనసాగించాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారాయని అన్నారు. డీజీపీ స్థాయి అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రక్షకభటులే న్యాయం కావాలని రోడ్డు ఎక్కటం బాధాకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు రోడ్డు ఎక్కటం చరిత్రలోనే మెదటసారి అని చెప్పారు. ప్రజా పాలన అంటే.. ఇదేనా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. తెలంగాణలో హోంమంత్రి లేకపోవటంతోనే. కానిస్టేబుళ్ల బాధ ఎవరకి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. యూనిఫాం వేసుకుని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి తెలంగాణలో వచ్చిందని.. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమని చెప్పారు. స్వాతంత్రం దేశంలో పోలీసులే నిరసన చేపట్టడం తొలిసారి అని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. పోలీసులతో ఇళ్లలో వివిధ పనులు చేర్పిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీస్ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వం కోరారు. సచివాలయం ముందు రోజూ ధర్నాలు జరగటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఉందా అనే అనుమానం కలుగుతోందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని పోలీసులకు న్యాయం చేయాలన్నారు. మీడియా ససమావేశంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు కూడా పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

**- కేబినేట్ విస్తరణ అధిష్ఠానం, సిఎం చూస్తారు - మీడియాతో ఇష్టాగోష్ఠిలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**



**న్యూఢిల్లీ,అక్టోబర్26:** కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

**యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్26:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామ న్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం


**- కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక**

**- తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్**



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్26:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమీషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడు కుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తు న్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్ల ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోం దని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు.

# జర్నలిస్టుల బీపీఎల్ స్కీం అధికారులకు భలే ఏటీఎం


PLC SR. No. 293/2023

DOCKET ORDER

Date : 06-01-2024

Petitioner No1, Respondent No 3 and 4 along with Government Pleader present. R3 filed counter. Adoption Memo is filed by R1, R2, R4 to R6. The Respondents No 3, 4 assured that they are ready to verify the list and if any candidates are found ineligible, their pattas will be cancelled. Further, they assured that they are ready to consider the applications of petitioners who are eligible for the land and pattas will be issued subject to availability of the land strictly in accordance with the rules. Accordingly, this PLC is closed.

Given under our hands and the seal of the Legal Services Authority on the 6th day of Jaunary, 2024.

Secretary,
District Legal Services Authority,
Mahab...

- వర్కింగ్ జర్నలిస్ట్ ల కోసం బీపీఎల్ కింద ఇవ్వడం సహజం
- అక్రిడేషన్ లేనోళ్లు జర్నలిస్ట్‌ల ముసుగులో డబ్బులు ఇచ్చి ప్లాట్స్ కొట్టేసారు..

**నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు అధికారులు ఇండ్ల స్థలాలు అమ్ముకోవడం వలన, జిల్లామొత్తం ఫేక్ జర్నలిస్టులతో నిండుతోంది.. అందుకే జర్నలిస్టులు అంటే జనం ఉమ్మేస్తున్నారు..**

**ఓ జర్నలిస్టు నాయకుడే ఈ వ్యవస్థ లోకి స్క్రాబ్ రావడానికి కారణం అని విమర్శలు జర్నలిస్టుల్లో ఉన్నాయి.. బిపిఎల్ అంటే దారిద్రరేఖకు దిగువనున్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు. తదితర విద్యా ఉద్యోగము నిత్యవసరాలతో కూడిన ప్రత్యేక సౌకర్యము కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ పథకం ఏర్పడ్డది అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ప్రత్యేకమైన జీవో తయారుచేసి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ ప్రమాణంగా ఇస్తారు జీవో వీలుకానప్పుడు జర్నలిస్టులకు ఆయా జిల్లాల్లో పనిచేసే నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు మానవతా దృక్పథంతో బిపిఎల్ స్కీం కింద ఇండ్ల స్థలాలు ఇవ్వడం సహజమే.. జర్నలిస్టులకు బిపిఎల్ కింద ఒక అండర్ స్టాండ్ తో బిపిఎల్ నామ్స్ ను పరిగణలోకి తీసుకోకుండా జర్నలిస్టులకు ఈ స్కీం కింద ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది ఈ సంప్రదాయాన్ని పక్కకు నెట్టేసి, కొంతమంది సంకుచితత్వ జర్నలిస్టు సంఘ నాయకుల ప్రోద్బలంతో అధికారులు జర్నలిస్టుల్లో అగ్గిరాజేశారు.**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 26:** బిపిఎల్ అనే ప్రభుత్వ పథకం యొక్క ముఖ్య ఉద్దేశము. దారితీయ రేఖకు దిగువన ఉన్న అత్యంత నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, విద్యా వైద్యం ఉద్యోగం. నిత్యావసరాలు తదితర సౌకర్యాలను కల్పిస్తూ.. వారిని అభివృద్ధిలోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యం.. బిపిఎల్ పథకము ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మార్గదర్శకాలను అనుసరిస్తే వీలు కాదు,కానీ మానవత దృక్పథంతో ఉద్దేశపూర్వకంగా. జర్నలిస్టులకు మార్గదర్శకాలను సడలిస్తూ.. జర్నలిస్టులకు బిపిఎల్ కింద ఇండ్ల స్థలాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. కానీ కొంతమంది మానుకోట జర్నలిస్టుల్లో లేని పంచాయితీని సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారు.

2024లో గత కలెక్టర్ శశాంకను ఓ జర్నలిస్టు నాయకుడు. ఓ తాగుబోతు డిపిఆర్ఓ, మిస్ గైడ్ చేశారు. బిపిఎల్ స్కీమును అడ్డుపెట్టుకొని 58 మందికి ఇచ్చారు. ఈ 58 మంది జర్నలిస్టుల్లో కొంతమందికి మాత్రమే జెన్యూనిటీ ఉన్నది, వీరిని బూచిగా చూపెడుతూ... చాప కింద నీరు లాగా అక్రిడేషన్ లేని ఉత్తుత్తి జర్నలిస్టులకు అనేక మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చారు..మెగా బిజినెస్ చేశారు అక్రిడేషన్ లేకుండా ఇచ్చే అధికారం అధికారులకు ఎక్కడిది! డిపిఆర్ఓ ఎలా ఇచ్చాడు! డబ్బులు భారీ ఎత్తున వసూలు చేసి బిపిఎల్ కు ఉండబడే మార్గదర్శకాలకు నీళ్లు వదిలి నాలుగు రాళ్లు వెనుక వేసుకున్నారని, నిజమైన జర్నలిస్టుల్లో అభిప్రాయాలు బలంగా కొనసాగుతున్నాయి..

జిల్లా కేంద్రంలో పనిచేసే వారికి కాకుండా.. వేరు జిల్లాలలో గతంలో ప్లాట్లు తీసుకున్న జర్నలిస్టులు రెండవసారి తీసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఎంక్వయిరీ చేయకుండా. ఇండ్ల స్థలాలు ఇచ్చారు..దీని మూలంగా. లోకల్‌గా ఉన్న జర్నలిస్టులకు అన్యాయం జరిగింది.. 2004లో ఇచ్చిన 58 మంది జర్నలిస్టుల్లో దాదాపుగా చాలామంది అక్రమ జర్నలిస్టులు ఉన్నట్టుగా విమర్శలు వస్తున్నాయి.. అన్యాయం జరిగిన జర్నలిస్టులు 16 మంది న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కారు.. సంబంధిత డిపిఆర్ఓ, ప్రస్తుతం ఉన్న ఎమ్మార్వోను. కోర్టు పిలిపించుకొని మందలించింది.. ఈ ఇద్దరు అధికారులు, కోర్టుకు సమాధానమిస్తూ.. 58 మందిలో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు ఎంక్వయిరీ చేస్తాము, నిజమైన వారిని మాత్రమే ఆ లిస్టులో ఉంచి. అనర్హులను తొలగిస్తాము అని కోర్ట్ కు సమాధానం ఇచ్చారు..కానీ

### కోర్ట్ ఉత్తర్వును అధికారులు అటకెక్కించారు

సుమారు 10 నెలలు కావస్తోంది.. కోర్టు ఇచ్చిన ఇన్స్ట్రక్షన్స్ గాలికి వదిలేసారు.. కోర్టుకు వెళ్లిన 16 మందితో పాటుగా ఇంకొంతమందిని జోడించారు.. వీరి దగ్గర కూడా భారీ డబ్బులు వసూలు చేసినట్లుగానే తెలుస్తోంది.. ప్రస్తుతం ఉన్నటువంటి డి పి ఆర్ ఓ ను సమన్వయం చేసుకుంటూ.. వర్కింగ్ జర్నలిస్టులకే ఇండ్లు ఇవ్వడానికి బదులు.. అడ్డగోలుగా మళ్లీ ఈ 24 మందికి బిపిఎల్ కింద ఇండ్ల స్థలాలు ఇవ్వడం కోసం. అధికారులు తంటాలు పడుతున్నారు, జర్నలిస్టులా కాదా ఫీల్డ్ మీద పనిచేస్తున్నారా లేదా? అనేది డిపిఆర్ఓ పారదర్శకతకు వదిలివేయాలి.. కానీ అధికారులు ఎందుకు అవసరం లేకుండా అత్యుత్సాహం కనబరుస్తున్నారు, అనే అనుమానాలకు తావిస్తోంది. 58 మంది ఇండ్ల స్థలాలు పొందిన జర్నలిస్టులకు ఎన్ఓసి ఇవ్వకుండానే కాలనీ ఎలా ఏర్పడుతుంది.. మున్సిపాలిటీ వారు బోరు వేశారు అని తెలుస్తోంది..ఇది ఎలా సాధ్యం, జర్నలిస్ట్ లలో రెండు వర్గాలు చెయ్యడం ఎవరి పాపం...జర్నలిస్టుల ముసుగులో అన్య వృత్తుల్లో కొనసాగే జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం వలన గ్రామాలోంచి దండు పాళ్యం బ్యాచ్చిలాగా గాలి వానలా పోగు అవుతున్నారు.. వ్యవస్థ విలువలు పోతున్నాయి అనే విమర్శలు ఉన్నాయి.. నిజమైన జర్నలిస్ట్ ల తో విచక్షణ లేకుండా, బెదిరింపులకు పాల్పడుతున్నారు.. జిల్లాలో చీకటి దందాలు బలోపేతం అవుతున్నాయి..అక్రిడేషన్ కార్డు లేకుండా బీపీఎల్ కింద ఇళ్ల స్థలాల వ్యాపారం జరగడం వలన.. అవినీతి అధికారుల,సంఘాల ఎజెండా ఏదైనా ఉండవచ్చును కానీ వ్యవస్థ నవ్వుల పాలు అవుతోంది అనేది వాస్తవం

### వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకోవాలి..

ఇండ్ల స్థలాలు పొందిన 58 మందిని ఎంక్వయిరీ చేసి.. నిజమైన వారి నుండి అర్హత లేని ఉత్తుత్తి జర్నలిస్టులను తీసివేయ్యాలి కోర్టుకు వెళ్లిన 16 మందిలోని నిజమైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలుఇవ్వాలి, జిల్లా లో నిజమైన జర్నలిస్ట్ ల ఆత్మ గౌరవాన్ని కాపాడి స్క్రాబ్ ను అంతా ప్రక్షాళన చేయాలని. నిజమైన జర్నలిస్టులు కోరుకుంటున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**జర్నలిస్టులపై దాడులు జరిగినప్పుడు వెంటనే ప్రత్యేక చట్టాలద్వారా నిందితులకు నాన్ బేలబుల్ వారంటీ కింద అరెస్టు చేసేలా చట్టాలను కఠినంగా రూపొందించాలి..**

**డబ్ల్యూ జేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాలకొండ అనిల్ దేశాయ్**





తొలి సమయం ప్రధాన ప్రతినిధితో.. డబ్ల్యూ జే ఐ (వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా)రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాల కొండ అనిల్ దేశాయి జర్నలిస్టుల రక్షణ కోసం.. మరియు సంక్షేమ దిశగా అనేక విషయాలను పంచుకున్నారు.. వారు చెప్పిన వివరాల ప్రకారం... స్వాతంత్రానంతర కాలం నుంచి కూడా జర్నలిస్టుల సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. సమాజంలోని అట్టడుగు స్థాయి విషయాలను అభద్రతాభావాన్ని సమస్యలను ప్రభుత్వాల, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు తనకు తాను ఒక వేదిక ఏర్పాటు చేసుకొని స్పందించి తగు విధంగా తోడ్పాటు అందించే జర్నలిస్టు నేడు నిరాదరణకు గురవుతున్నాడు.

జర్నలిస్టును వాడుకోవడమే తెలిసిన క్యాపిటలిస్టులు, రాజకీయ నాయకులు, వ్యాపార వర్గాలు, ప్రతి ఒక్కరు కూడా జర్నలిస్టు యొక్క అవసరాన్ని వాడుకోవడమే తప్ప వారికి వారి సమస్యలు పరిష్కరించుదామనే ఆలోచన గడచిన 75 సంవత్సరాల కాలంలో నుండి కూడా ఏ ప్రభుత్వము కానీ ఏ రాజకీయ పార్టీ కానీ పరిష్కారం దిశగా ఆలోచించిన దాఖలాలు లేవు. ప్రతి జర్నలిస్టును అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అతను డిజిటల్ జర్నలిస్టా, యూట్యూబ్ జర్నలిస్టా, వెబ్ జర్నలిస్టా, ఇండిపెండెంట్ జర్నలిస్టా, ప్రింట్ మీడియా జర్నలిస్టా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టా అనేది కాకుండా అంతేకాకుండా అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అతనిని ఒక జర్నలిస్ట్ గా గుర్తించడమే కాకుండా అతని యొక్క సామాజిక మరియు భద్రత అంశాల్లో ప్రభుత్వము ఈ సమాజం మద్దతును ఇవ్వాల్సిందిగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జర్నలిస్టుల పక్షాన డిమాండ్ చేస్తోంది. అంతేకాకుండా జర్నలిస్టుల కోసం ఏండ్ల తరబడి సామాజిక ఫలాలను అందనీయకుండా వెనకపాటు ధనాన్ని ప్రదర్శిస్తున్న ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినదిస్తోంది. ప్రతి జర్నలిస్టుకు ఈ క్రింది డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా నెరవేర్చాలని డబ్ల్యూ జే ఐ కోరుతుంది. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పరిష్కరించాలి. వారి కోసం సామాజిక భద్రత తో భాగంగా ఏర్పాటు చేసిన చట్టాలను మలుపరిచేలా ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకోవాలి. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఏర్పాటుచేసిన జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ను కేవలం మొక్కుబడిగా కాకుండా పూర్తి స్థాయిలో విస్తరించాలని అందుకు తగిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రధానాంశంగా డిమాండ్ చేస్తోంది. కేంద్ర సమాచార శాఖ ద్వారా దినపత్రికలకు వచ్చే అడ్వర్టైజ్మెంట్లు డిఏవిపి అమలులో పారదర్శకత పాటించాలని ఖచ్చితంగా డిఏవిపి అమలు చేసి అడ్వర్టైజ్మెంట్ లు కేంద్రం ప్రతినెల విడుదల చేయాలని తద్వారా పత్రికా రంగాన్ని జర్నలిజాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అక్రిడేషన్ విధానంలో మార్పులు తీసుకురావాలని అక్రిడేషన్ జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి జర్నలిస్టుకు విధిగా అక్రిడేషన్ మంజూరు అయ్యేలా అధికారులు చొరవ చూపేలా చట్టాలను సవరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమాచార శాఖ నుండి విధిగా చిన్న తరహా మధ్యతరహా పత్రికలకు ప్రోత్సాహాన్ని అందించేలా ప్రతినెల ప్రకటనలు ప్రభుత్వ శాఖల నుండి ఇవ్వడమే కాకుండా వెంట వెంటనే నిధుల విడుదల కూడా చేయాలని డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం సమాచార శాఖ ద్వారా పత్రికలను చిన్నచూపు చూసేలా ఏబిసిడి వర్గీకరణ తీసివేయాలని అందరినీ ఒకే విధంగా చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తుంది.చిన్న తరహా మధ్యతరహా పత్రికల నిర్వహణకు మిషనరీ కొనుగోలు కు గాను 90% సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని తద్వారా మీడియాను ప్రోత్సహించేలా ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేస్తుంది.కరోనా సమయంలో కేంద్రం తొలగించిన రైల్వే పాసులు తిరిగి పునరిద్ధరించాలని డిమాండ్ చేస్తోంది.జర్నలిస్టులపై దాడులు జరిగినప్పుడు వెంటనే ప్రత్యేక చట్టాల ద్వారా నిందితులను దాడులు చేసిన వారిని నాన్ బైలబుల్ వారింట్ కింద అరెస్టు చేసేలా చట్టాలను కఠినంగా రూపొందించాలని కోరుతోంది.పై డిమాండ్ల సాధన కోసం డబ్ల్యూ జేఐ నిరంతరం పోరాటం చేస్తుందని జర్నలిస్టుల పక్షాన ఎప్పుడు నిలబడుతూ వారిని నిలబెట్టేలా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా యొక్క లక్ష్యం ఉంటుందని ఈ సందర్భంగా తెల్పడమైనదది

## జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ సి.సి తీరుపై సర్వత్రా చర్చనీయాంశం

**తొలి సమయం, క్రైం మహబూబాబాద్ అక్టోబర్ 26:** జిల్లా సమీకృత కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీసీ ప్రవర్తన తీరుపై అర్జీ దారుల్లో పలు అనుమానాలకు దారి తీస్తోంది, భూ సమస్యల అర్జీదారులలోని కొంతమందితో అనుకూలంగానూ, మరి కొంతమందితో కఠినంగా ప్రవర్తిస్తున్నారు అనే ఆరోపణలు వినబడుతున్నాయి.అయితే ఇక్కడ మ్యామ్యాల వ్యవహారం జరుగుతుండడం వలననే.. సీసీ ప్రవర్తనలో తేడా కనిపిస్తోంది అనే అనుమానాలకు తావిస్తోంది..వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలోని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్




కు ప్రజలు కలిసి దరఖాస్తులు, తమ సమస్యను అధికారితో విన్నవించుటకు వచ్చిన కొంత మంది అర్జీదారులను సీసీ తన కఠినంగ వ్యవహరిస్తూ..మీరు వెయిటింగ్ హాల్ లో కూర్చోండి అని సెలవిస్తున్నారు. దాదాపు వెయిటింగ్ హాలులో రెండు గంటలు కూర్చో బెట్టిన సంఘటన చోటు చేసుకుంది .అదేవిదంగా ఓ గ్రామ భూ సమస్యకు సంబంధించిన మధ్యవర్తి సదరు వ్యక్తిని మాత్రం తన సీటు పక్కనే కుర్చీ వేసి మరీ..తనతో గంటల తరబడి కంప్యూటర్ పై సమయం వృధా చేసాడు, ఆ వ్యక్తిని గౌరవంగా పంపించారని, వెయిటింగ్ హాల్లో కూర్చున్న అర్జీదారులు ఆరోపణలు చేశారనేది తెలుస్తోంది ..జరిగిన సంఘటన ఆధారంగా సీసీ ఏదో అక్రమ విధానాలకు పాల్పడడం వలనేనే, అర్జీదారులతో భిన్న ధోరణులు వ్యక్తం చేస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి ..జిల్లా సమీకృత కార్యాలయంలో సీసీ పై మరియు ఇలాంటి ఉద్యోగుల పై కార్యాలయాల అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం

**- బండారి ఓదెలు**

**- ప్రజల ఆశీస్సులు.. గండ్ర సత్యన్న దీవెనలతో కొర్కిశాల సర్పంచ్ గా బరిలోకి...**

**- సౌమ్యుడిగా.. విద్యావంతుడిగా గుర్తింపు**




**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 26 :** ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేయనున్నట్లు..ప్రజల ఆశీస్సులు..గండ్ర సత్యన్న దీవెనలతో కోర్కిశాల సర్పంచ్ గా బరిలో ఉండబోతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల గ్రామానికి చెందిన బండారి ఓదెలు తెలిపారు. వివరాల్లోకి వెళితే బండారి సారమ్మ-బొంద్యాలు దంపతులకు ముగ్గురు కుమారులున్నారు. అందులో రెండో సంతానంగా జూన్ 10, 1991న జన్మించిన బండారి ఓదెలు విద్యాభ్యాసం 1 నుంచి 7వ తరగతి వరకు యుపిఎస్ కోర్కిశాలలో, 7 నుంచి 10వ తరగతి వరకు జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్ళపల్లిలో, ఇంటర్ స్రవంతి కాలేజీ జమ్మికుంటలో, డిగ్రీ అరోరా కాలేజీ హన్మకొండలో ఉన్నత విద్యనభ్యశించిన ఆయన ఆ తర్వాత తన తల్లిదండ్రుల కోరిక మేరకు వ్యవసాయ పనులు చేస్తున్నాడు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చేరి విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకున్న ఓదెలు 2010 సం:లో గండ్ర సత్యన్న వీరాభిమానిగా మారి ఆయన అడుగు జాడల్లో నడుస్తూ..ప్రజా సమస్యలపై పోరాడుతూ..నాటి అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు తలోగ్గక, భయభ్రాంతులకు గురిచేసిన జంకక గండ్ర సత్యన్నను ఎమ్మెల్యేగా చూడడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడు. గండ్ర సత్యన్న టిడిపి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో బండారి ఓదెలు టిడిపి కోర్కిశాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా పనిచేసి ప్రజలతో మమేకమై మంచి గుర్తింపు పొందాడు. సౌమ్యుడిగా..విద్యావంతుడిగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న బండారి ఓదెలు రిజర్వేషన్లు సహకరిస్తే త్వరలో జరగబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తే గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకోవడం గమనార్హం.

## ఆ హెచ్చరికే...హాట్ టాపిక్

**జైలుకు పంపుతాం**

**ఎమ్మెల్సీ తక్కెల్లపెల్లి రవీందర్ రావు**




**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ అక్టోబర్ 26:** వామపక్ష విప్లవోద్యమాలకు. అనేక సామాజిక ఉద్యమాలతో పాటు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ.. మానుకోట చరిత్ర దేశం లోనే చారిత్రక నేపథ్యాన్ని సంతరించుకున్నది అనడానికి అతిశయోక్తి కాదు, లేదు కూడను,దీనికి తోడుగా.. ఉభయ కమ్యూనిస్టులకు మరియు వారి ఉద్యమాలకు పుట్టినిల్లు కూడాను.ఇది ఇలా ఉంటే.. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇంత చైతన్యం ఉన్న మానుకోటలో సుమారు మూడున్నర వేల ప్రభుత్వ భూములతో పాటు.. అనేక చెరువులు కబ్జాలకు గురయ్యాయి, మొత్తం తెలంగాణలోనే అత్యధికంగా ల్యాండ్ గ్రాబింగుకు గురైన జిల్లాగా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక కూడా పోయినట్లు సమాచారం ఇది గమనార్హం గత పది సంవత్సరాలు ప్రతిపక్ష గొంతుకలు అంతంత మాత్రంగానే ఉన్నాయి... అవినీతి అధికారులను పెద్దగా ఎవరు మందరించలేదు అనే విమర్శలు ఉన్నాయి.. ప్రభత్వం మారింది, కబ్జా అయిన చెరువులు,భూములను ఇంచు ఇంచు పోనీయకుండా రికవరీ చేస్తామన్న కాంగ్రెస్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్ మాటలు మానుకోట ప్రజలకు కొంత ఊరటనిచ్చినా..! కొన్ని శాఖల పని తీరుమాత్రం మారలేదు, గత ప్రభత్వం తొవ్వలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తోంది.. ఇసుక, మట్టి, మైనింగ్ దందాల్లో జిల్లాలో పెద్దగా మార్పు రాలేదు. అనే విమర్శలు ఉన్నయి,ఈ సమయం లో..ఎమ్మెల్సీ తక్కెల్లపెల్లి రవీందర్ రావు మానుకోట అధికారులకు చేసిన హెచ్చరిక 10 సంవత్సరాల తర్వాత ప్రతిపక్షానికి నాంది పలికినట్లు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు... వివరాల్లోకి వెళితే.శుక్రవారం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన విధానంపై ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు.. ఇదే సందర్భంగా.. గత పది ఏళ్లలో అవినీతికి పాల్పడిన అధికారులు మళ్లీ మానుకోటకు తిరిగి వస్తున్నారు అన్నారు అలాంటి లంచగొండు అధికారులకు మానుకోట ఆలవాలమై పోవడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు.. మళ్లీ అదే విధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే జైలుకు పంపిస్తామని నిప్పులు చెరిగారు.. ప్రతిపక్షంగా ఒక బలమైన గొంతుకకు నాంది పలికారని, జిల్లా ప్రజల్లో సర్వత్రా ఎమ్మెల్సీ రవీందర్రావు హెచ్చరిక ఒక హాట్ టాపిక్ గా మారింది..

## వరంగల్ జిల్లా మామునూరులో రోడ్డెక్కిన ఖాకీలు

**నల్లగొండ జిల్లా అన్నెపర్తిలోనూ పోలీసుల ఆందోళన**

**ఇబ్రహీంపట్నం, మంచిర్యాలలో ఫ్యామిలీల ధర్నా**

**వరుస నిరసనలతో పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి**

**తొలి సమయం** హైదరాబాద్: రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలంటూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలు రక్షించాల్సిన పోలీసులే ఏకంగా రో÷-డడెక్కుతున్నారు. వరంగల్ జిల్లా మమూనూరు క్యాంపులో మొదలైన ఆందోళన సెక్రటేరియట్ చేరింది. క్రమంగా రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లకు పాకుతోంది. అయితే ఇవాళ మామునూరు బెటాలియన్ ఆవరణలో ఏకంగా యూనిఫాం ధరించిన పోలీసులే నిరసనకు దిగారు. టీజీఎస్పీ వద్దు ఏక్ పోలీస్ ముద్దు, టీజీఎస్పీకో హఠావో.. ఏక్ పోలీస్ బనావో అంటూ నినాదాలు చేశారు. అటు నల్లగొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కానిస్టేబుళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ రూరల్ ఎస్సై సైదాబాబును సస్పెండ్ చేయాలని నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా నోటికి వచ్చినట్టు మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే సైదా బాబుని సస్పెండ్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అయితే బందోబస్తు విధుల్లో ఉన్న సైదాబాబు వద్దకు కానిస్టేబుళు రావడంతో.. బెటాలియన్ అధికారులు అతడిని అక్కడిని నుంచి పంపించేశారు. ఏకంగా యూనిఫాంలో ఉన్న పోలీసులే ఆందోళనకు దిగడం హాట్ టాపిక్ గా మారింది. ఈ పరిణామం రాష్ట్ర పోలీసుశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. చాలా కాలంగా ఈ విధానం అమల్లోనే ఉన్నా.. ఇప్పుడే పోలీసులు ఎందుకు ఆందోళన చేస్తున్నారనే చర్చ మొదలైంది. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ల వద్ద ఇవాళ కూడా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని వ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు ఆందోళన చేశాయి. అటు మంచిర్యాల జిల్లా గుడిపేట్ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జిపై ఆందోళనకు దిగాయి. బ్రిటీష్ కాలం నాటి మాన్యువల్ ఇప్పటికీ నడుస్తోందని, దానిని రద్దు చేయాలని, తమిళనాడు లాంటి సంస్కరణలు తీసుకు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పిల్లల ఆరోగ్యానికి దివ్య ఔషధం, సర్వ రోగ నివారిణి స్వర్ణ ప్రాషణ

## ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ రావణ వేణి ప్రభాకర్

**తొలి సమయం, కరీంనగర్, అక్టోబర్ 26**

పిల్లల ఆరోగ్యానికి దివ్య ఔషధమే కాకుండా సర్వరోగ నివారిణిలా పనిచేసే ఏకైక ఆయుర్వేద ఔషధం స్వర్ణ ప్రాసణ అని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, సంహిత ఆయుర్వేద హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ రావన వేణి తెలిపారు. కరీంనగర్ పట్టణం భగత్ నగర్ లోని శ్రీ సంహిత ఆయుర్వేద హాస్పిటల్ లో పిల్లలకు స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని స్వీకరించే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వర్ణప్రాసన ఔషధాన్ని సేవించడానికి విశేష సంఖ్యలో పిల్లలు తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రావనవేణి ప్రభాకర్ మాట్లాడుతూ దాదాపు ఏడు నెలలుగా పిల్లలు ఈ స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకుంటున్నారని , దీంతో పిల్లల్లో చాల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా తరచూ వచ్చే జలుబు ,దగ్గు ,ఇతర సీజనల్ వ్యాధులు ఎక్కువగా రావడం లేదని,పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగిందని, వాళ్ళ మానసిక ఎదుగుదలలో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరగడం, జీర్ణ సంబంధ విషయాలలో కూడా మంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయాన్నారు. స్వర్ణప్రాసన ఔషధం పిల్లల్లో ఆరోగ్యానికి ఒక సర్వరోగ నివారిణి లాగ పని చేస్తుందన్నారు. ఈ ఔషధాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని,ప్రతినెలా క్రమం తప్పకుండా 30 నెలలు తీసుకున్నట్లైతే పిల్లల్లో అద్భుత మైన ఫలితాలు కలుగుతాయన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ ఔషధం పై అనేక క్లినికల్ ట్రయల్స్ జరిగాయని , దేశ వ్యాప్తంగా అన్ని ఆయుర్వేద హాస్పిటల్ లలో ఈ ఔషధాన్ని ఇస్తున్నారని, నిరభ్యంతరంగా పిల్లలకు ఈ ఔషధాన్ని ఇవ్వవచ్చని ఆయన తెలియజేశారు. దాదాపు పన్నెండు సంవత్సాల నుండి ఈ ఔషధాన్ని పిల్లలకు ఈ ఔషధం చేరాలనే సత్ సంకల్పంతో అతి తక్కువ ధర కేవలం వంద రూపాయలకే ఈ ఔషధాన్ని ఇస్తున్నామన్నారు. ప్రజలందరూ పిల్లల ఆరోగ్యం భవిష్యత్తుకు అవసరమైన ఈ ఔషధాన్ని ఉపయోంచికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డా.సుశృత ప్రియదర్శిని, కరుణాకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.






# ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా


## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





**తొలి సమయం, జమ్మికుంట, అక్టోబర్ 26**

ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. జమ్మికుంట కు విచ్చే సిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్ పాల్గొన్నారు



# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

## హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్



**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 26**

ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యెక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా , కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆరీవో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు జాగృతి బృందం

# అవగాహనా సదస్సు

## పాల్గొన్న ఎల్కతుర్తి సి ఐ పులి రమేష్

**తొలి సమయం, ఎల్కతుర్తి, అక్టోబర్ 26**

జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు శనివారం నాడు ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని దామెర గ్రామంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరుల పోలీస్ త్యాగాలను స్మరిస్తు పాటల ద్వార, కొత్త చట్టాల గురుంచి తెలిపారు. ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని, గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని అన్నారు. విద్యార్థులు చదువుమీద శ్రద్ధ పెట్టాలని రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, వృద్ధ తల్లితండ్రులను బాగా చూసుకోవాలని అన్నారు. మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ విఠల్, కానిస్టేబుల్ ఐక్కయ్య, కళాబృందం ఇంచార్జి వాసి నాగమణి , సభ్యులు,ఎచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, ఎచ్ జి ఎస్ , శ్రీనివాస్ , నారయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చర్లలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు

**తొలి సమయం, చర్ల, అక్టోబర్ 26**



శనివారం చర్ల మండలం రైతు వేదిక దగ్గర సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలో అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందిన 8 కుటుంబలకు సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కుల రావడం జరిగింది. అట్టి చెక్కులను సంబంధితులకు రైతు వేదిక దగ్గర ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వాదుల సమస్యల పరిష్కారానికి కృషి




**తొలి సమయం, కరీంనగర్, అక్టోబర్ 26**

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ లీగల్ సెల్ పక్షాన కృషి చేస్తున్నామని లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. శనివారం కరీంనగర్లోని ఇందిరా గార్డెన్లో జరిగిన లీగల్ సెల్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులు దాడులకు గురవుతూ, అనేక రకాల సమస్యలు ఎందుర్కొంటున్నారన్నారు. న్యాయవాదులకు సంబంధించిన పలు సమస్యలపై ఈ సమావేశంలో తీర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ తీర్మాణాలను లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గారికి విన్నవించి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు.

1 న్యాయవాదులకు రక్షణ చట్టం కావాలి.

2. హెల్త్ ఇన్సూరెన్స్ ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలి. 3. ఎస్సీ, ఎస్టీ, బీసీ జూనియర్ న్యాయవాదులకు రూ . 10000 స్కాలర్షిప్ ఇవ్వాలి.

4. గత ప్రభుత్వ హయాంలో నియమించిన పీపీలను వీలైనంత తొందరగా తొలగించేందుకు జీవో తీసుకురావాలి.

5. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన లీగల్ సెల్ న్యాయవాదులను పీపీలుగా నామినేట్ చేయాలి.

6. న్యాయవాదులకు సంవత్సరాల తర్వాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షడు రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్లు కొత్తకొండా శంకర్, లింగంపెల్లి శ్రీకాంత్, యం డి నవాజ్, సీనియర్ న్యాయవాదులు పెంచాల లక్ష్మన్ రావు, రాచకొండ ప్రభాకర్, వి బాలకిషన్ రావు, బి మురళి మనోహర్, డి వి రమణ, మంచికట్ల రాజేశం, కొత్త ప్రకాశ్, గాదం స్వామి తేజ, జి మహేందర్, బి రాజ్, జి దిలీప్, యం సుజిత్ కుమార్ తదితులున్నారు.

# అపరిశుభ్రంగా పెద్దకొర్పొల్ హై స్కూల్

**నెక్కొండ/అక్టోబర్ 26**
**తొలి సమయం**




మండలంలోని పెద్దకొర్పోల్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని సామాజిక వేత్త బాషబోయిన సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పెద్దకొర్పొల్ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాఠశాలకు మంజూరు చేసిన పనులను వెంటనే చేయించి విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా హై స్కూల్ కు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను డెవలప్మెంట్ చేయాలని కోరారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో మద్యం ప్రియులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. సాయంత్రం పూట మద్యం తాగి ఖాళీ సీసాలు పాఠశాలలో వదిలేసి వెళ్తుడడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించి అపరిశుభ్రంగా ఉన్న స్కూల్ ని పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వరంగల్లో వైద్యులను ఆకట్టుకున్న వాసు ఆర్గానిక్స్




**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 26**

మడికొండ స్థానిక రెడ్డి కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన7వ వార్షికేత్సవ టీసీఓజి కాకిలెన్స్ సందర్భంగా నాటల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాసు ఆర్గానిక్స్ స్టాల్ వైద్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వాసు ఆర్గానిక్స్ కంపెనీ ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ సెల్స్ నందకిశోర్ జోనల్ మెనెజర్ రవిశంకర్, మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బేస్ట్ క్వాలిట ఆస్ని పడుకు అందిస్తు సేవ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లాగౌడ్, శ్యాంసుందర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**






**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 26**
రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్ మరియు ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో యం.జి.యం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్ , అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, ఆర్.ఐలు శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్,స్పర్జన్, రాజ్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, రామకృష్ణ ,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ యం.జి.యం రక్తనిధి డాక్టర్ ఆశతో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్, పరిపాలన యం.జి.యం సిబ్బంది పాల్గోన్నారు.



# విద్యావేత్త నరేందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నజర్

**అధిష్ఠానం పిలుపు తో హుటాహుటిన ఢిల్లీకి పయనం**

**పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం**

**కాంగ్రెస్ పార్టీ ఆశ వాహుకలో నిరాశ**

**కాంగ్రెస్ టికెట్ నరేందర్ రెడ్డి కెనా?**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారంలో ముందు వరుసలో నరేందర్ రెడ్డి**



**తొలి సమయం, కరీంనగర్, అక్టోబర్ 26**
కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగీ తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరపున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు. న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై ఫోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం

# విద్యుత్ ఛార్జీలను పెంచడం శోచనీయం

**200 యూనిట్లు దాటితే 10రూపాయల ఫిక్స్ డ్ చార్జీలను రూ.50కి ఎలా పెంచుతారు**

**ఆచరణకు అమలు కాని హామీలిచ్చి. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య**

**విద్యుత్ అంటే వ్యాపారం కాదు రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రం**

**విద్యుత్ సంస్థలను బలోపేతం చేసే బాధ్యత ప్రభుత్వానిదే. ప్రజలపై భారం మోపద్దు**

**విద్యుత్ చార్జీల పెంపును ప్రజలు చైతన్యవంతులై వ్యతిరేకించాలి**

**బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించి రూ.1200 కోట్లను సబ్సిడీ గా భరించింది**

**విద్యుత్ చార్జీల పెంపు ఉపసమహరించుకోకుంటే ప్రజలకు మద్దతుగా పోరాటాలకు బీఆర్ఎస్ సిద్ధం**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హెచ్చరిక**



**తొలి సమయం, హుస్నాబాద్, అక్టోబర్ 26**
విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించి, పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ విద్యుత్ చార్జీలను పెంచడం శోచనీయమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఒక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. 200 యూనిట్లు దాటితే ప్రస్తుతం ఉన్న రూ.10 ఫిక్స్ డ్ చార్జీలను, రూ.50కి పెంచాలని డిస్కమ్లు ప్రతిపాదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇదేనా పేదలకు ఇచ్చే గృహలక్ష్మిపై రేవంత్ రెడ్డి సర్కారుకు ఉన్న చిత్తశుద్ధి అని ఎద్దేవా చేశారు. ఆచరణకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కొరతను సృష్టించడమే కాకుండా, కరెంటు కోతలకు తోడు విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదని రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే రథచక్రం అని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి, మిషన్ భగీరథ కు రూ.1200 కోట్లను సబ్సిడీ ఇచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపును ప్రజలు చైతన్యవంతులై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండ కట్టాలని తీవ్రంగా వ్యతిరేకించాలని, తిరగబడి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడిన నాడు తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉండేదని, నాడు పారిశ్రామిక వేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిర పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి కనిపించిందని, మరో వైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న దుస్థితి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చాక నాటి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఈఇబ్బందులను అధిగమించిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు సర్ణయుగంగా మారిందన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని, దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అన్నారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని అభివర్ణించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన ఛార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదన్నారు. డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉంది. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని నాడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిన మాజీ సీఎం కేసీఆర్ అంగీకరించలేదన్నారు.

# గీత కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలి

**- బెల్టు షాపులు మూసివేయాలి**

**- మండలం కేంద్రంలో సేఫ్టీ మొక్కుల ట్రైనింగ్ క్యాంపు వెంటనే ప్రారంభించి శిక్షణ ఇవ్వాలి**

**- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



**తొలి సమయం, ఎల్కతుర్తి, అక్టోబర్ 26**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో గీత కార్మికుల సమస్యలపై తెలంగాణ కార్మిక గీతా కార్మిక సంఘంఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాదు , వరంగల్ నేషనల్ హైవే పనుల లో భాగంగా ఎల్కతుర్తి లో గీత కార్మికులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఎక్సైజ్ శాఖకు తెలుపకుండా వారి యొక్క కల్లు పారే తాటి, ఈత చెట్లు తొలగించి గీతా కార్మికుల జీవనాధారం దెబ్బతీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రోడ్ కాంట్రాక్టర్లకు, కొంతమంది రాజకీయ నాయకులకు, అగ్రవర్ణ భూస్వాములకు గీతకార్మికుల తాటి, ఈత చెట్లను ఇష్ట రాజ్యాంగ తొలగిస్తున్నారు. ఈ సమస్యను గీతా కార్మికులు సమైక్యంగా ఉండి ఎదుర్కోవాల్సిన అవసరం వుందని గీత కార్మికులకు జరిగిన నష్టానికి నేషనల్ హైవే రోడ్ కాంట్రాక్టర్ వెంటనే నాలుగు లక్షల రూపాయల నష్టపరిహారం ఇచ్చివారి కుటుంబాలను ఆదుకోవాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం బెల్ట్ షాపులు వెంటనే మూసివేయాలి. మండల కేంద్రంలో సేఫ్టీ మొక్కుల ట్రైనింగ్ క్యాంపు వెంటనే ప్రారంభించి శిక్షణ ఇవ్వాలని కోరారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా గీతా కార్మికులకు వెంటనే ద్విచక్ర వాహనాలు అందించాలి. ఎక్స్గ్రేషియా 10 లక్షల రూపాయలు, శాశ్వత వికలాంగులైన వారికి ఐదు లక్షలు, ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా గీతకార్మికుల పింఛన్ 4 వేలకు పెంచి ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పక్షాన కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘము ఎల్కతుర్తి గౌడ సంఘం అధ్యక్షులు గౌడిశాల కుమార్ గౌడ్, గౌడిశాల శ్రీనివాస్ గౌడ్, జనగోని లక్ష్మీనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

**నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ**

**ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మెగా**

**కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 200 కోట్లు కేటాయింపు**

**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్26:** యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది.సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మేఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# గుస్సాడీ గురువు కనకరాజు మృతి

**ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, సిఎం రేవంత్**

**తొలి సమయంహైదరాబాద్,అక్టోబర్26:**గుస్సాడీ నృత్యాన్ని విస్తృత పరిచిన 94ఏళ్ల పద్మశ్రీ కనకరాజు కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. గిరిజన బిడ్డల సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడీ నృత్యంతో కనకరాజు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సొంతూరు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామం. ఆయన గత కొంత కాలంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అనేక ఆసుపత్రుల్లో చూపించిన ప్రయోజనం లేకపోయింది. గుస్సాడీ నృత్యాన్ని కాపాడుతూ వచ్చిన వ్యక్తిగా పేరు ఉన్న కనకరాజుకు కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించింది. అప్పటి రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును నవంబర్ 9న అందుకున్నారు. వందల మంది యువకులు ఆయన వద్ద గుస్సాడీ నృత్యం నేర్చుకొని శిష్యులుగా మారారు. గిరిజన బిడ్డలకు ఎంతో ఇష్టమైన గుస్సాడీ నృత్యానికి వన్నె తేవడమే కాకుండా పద్మశ్రీ అందుకొని తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచిన కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు చేస్తామని ప్రకటించారు. గుస్సాడీ కళాకారుడు కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారిక లాంఛనాలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101